తెలంగాణ ప్రజావారధి

ప్రతి అడుగు నిజం వైపు

www.telanganaprajavaradhi.com

తెలుగు దినపత్రిక



హైదరాబాద్ మంగళవారం 10 - 11 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 3

టీపీసీసీ మీడియా విభాగం

రాష్ట్ర అధికార ప్రతినిధిగా యుగంధర్

నియమించిన భువనగిరి ఎంపీ, చైర్మన్ చామల కిరణ్‌కుమార్ రెడ్డి

ప్రజావారధి/మోత్కూరు

యాదాద్రి జిల్లా మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామానికి చెందిన టీపీసీసీ నాయకులు, అడ్వకేట్ పర్రెపాటి యుగంధర్ టీపీసీసీ మీడియా అండ్ పబ్లిసిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా, పబ్లిసిటీ డిపార్ట్ మెంట్ చైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం ప్రకటించిన రాష్ట్ర కమిటీలో ఆయనకు చోటు దక్కింది. ఈ మేరకు ఎంపీ చామల నియామక ఉత్తర్వులు



జారీ చేశారు. కాంగ్రెస్ లో నిబద్ధత కలిగిన కార్యకర్తగా చురుగ్గా పనిచేస్తున్న యుగంధర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. తనకు టికెట్ రాకున్నా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పనిచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడంతో జీర్ణించుకోలేని బీఆర్ఎస్ కార్యకర్తలు తిరుమలగిరిలో ఆయనపై దాడి చేసి తీవ్రంగా కొట్టడంతో అప్పట్లో రాష్ట్రంలోనే సంచలనంగా మారింది. తుంగతుర్తిలో ఎమ్మెల్యే మందుల సామేల్ గెలుపుతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రస్తుత ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పనిచేశారు. ప్రస్తుతం ఆయన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరునిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా యుగంధర్ విలేకరులతో మాట్లాడుతూ తనను మీడియా అండ్ పబ్లిసిటీ స్పోక్స్ పర్సన్ గా నియమించిన సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర చైర్మన్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో రెండోసారి కాంగ్రెస్ జెండాను ఎగరేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

మంగళవారం

జనరల్ న్యూస్

10 - 11 - 2026

మోత్కూర్‌లో బృహత్ శిలాయుగ సమాధుల గుర్తింపు

ప్రజావారధి/మోత్కూరు

యాదాద్రి జిల్లా మోత్కూర్ పరిధిలో బృహత్ శిలా యుగం నాటి సమాధులను గుర్తించినట్టు ఫ్రైడ్ ఆఫ్ తెలంగాణ " అవార్డు గ్రహీత, డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. మట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాకాసి బోళ్లు సమీపంలో బృహత్ శిలా యుగం నాటి సమాధుల ఆనవాళ్లను గుర్తించినట్టు చెప్పారు. ఈ సమాధులు సగం





నేలపైన, సగం నేల లోపల రాతి పలకలను అమర్చి పైన ఒక బండను అమర్చారని, అనేక సమాధులను గుప్తనిధుల తవ్వకాల్లో కూల్చివేసి ఉంటారన్నారు. పురావస్తు పరిభాషలో ఈ సమాధులను గ్రూవ్స్ అంటారన్నారు. రాకాసి బండ, నాగుల బండ, కత్వ బండ ఇలా పలు చోట్ల బండలపై నవీన శిలాయుగం నాటి రాతి పనిముట్లు తయారు చేసిన ఆనవాళ్లు కూడా ఉన్నాయని చెప్పారు. ప్రాచీన చరిత్రను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం ఫ్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డు గ్రహీత, పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డిని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, అన్నెపు భాస్కర్, కోమటి అనిల్ కుమార్, కొలిపాక ఉప్పలయ్య, బోయిని వెంకన్న తదితరులు సన్మానించారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
మంగళవారం
జనరల్ న్యూస్
10 - 11 - 2026

సొంతింటి కల నెరవేర్చి..


పేదల ఇండ్లలో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం

ఇందిరమ్మ ఇండ్లలో దీపావళి సంబరాలు

11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్నగౌడ్

ప్రజావారధి/మోత్కూరు
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చి వారి ఇండ్లలో వెలుగులు నింపిందని మోత్కూరు మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్నగౌడ్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో దీపావళి సంబరాల్లో భాగంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుని గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులు అవిశెట్టి మంజులరాములు, కట్టెకోల ప్రత్యూష ఉపేందర్ ఇండ్లలో దీపావళి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారికి నూతన వస్త్రాలు పెట్టి స్వీట్లు అందించి దీపావళి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేసి ఇండ్లు లేని లక్షల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేసిందన్నారు. ఎన్నో ఏండ్లుగా





సొంతిల్లు లేక ఇబ్బందులు పడుతున్న వారు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరుతో నిర్మించుకుని సంతోషంగా ఉన్నారని, వారి ఆనందం వెలకట్టలేనిదని, వారితో కలిసి దీపావళి పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ రాచర్ల సంధ్యరాణి, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ సమీరొద్దీన్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, సురిగల దశరథ, మహమ్మద్ షాకీర్, ఎన్ఎస్యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు ప్రశాంత్ రెడ్డి, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అవిశెట్టి మధు, బుర్ర శ్యామ్, ఉయ్యాల అంజయ్య, బీసు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.